న్యూజెర్సీ తెలుగు కళాసమితి 'ప్రజాపతి' ఉగాది కథల పోటీలో
(రూ. 1000/-లు) మొదటి బహుమతి పొందిన కథ

# ఆమె

– సంధ్యా లక్ష్మణ్

## ఆ తలుపులు తెరుచుకోవు.

పెద్ద లారీలో సామాను దిగడంతోపాటు అప్పుడప్పుడూ ఆ ఇంటి తాలూకు ఒకరో అరో కనిపిస్తుంటారు.

ఆమె మాట్లాడదు. ఆమె అసలు బయటకు తొంగి చూడదు.

మేం రాకముందున్న పరిస్థితి అది. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది - అసలు అలా ఉండడం ఎలా సాధ్యం అని.

అయితే సాధ్యమే అని నా అనుభవం చెప్పింది.

ఇదివరకటిలా కాకపోయినా ఆ గది తలుపులు ఎక్కువభాగం మూసే ఉంటాయి. ఒక్కోసారి పక్కపక్కనే ఉంటూ వారం రోజుల వరకూ మాట్లాడుకోవడం కుదిరేది కాదు. ఓ రకంగా మా చుట్టుపక్కల చాలామందికి ఆమె పట్ల ఓ రకమైన కోపం. అసలు ఆమె ఉద్దేశ్యం ఏమిటి? ఎందుకని బయటకు తొంగి చూడదు? ఆడవాళ్ళతో మాట్లాడడానికి కూడా ఆమెకు అభ్యంతరాలేమిటి?

నిజంగానే ఆమె చాలా క్లుప్తంగా మాట్లాడతారు. ఒక్కోసారి వెనుక నుండి తరుముకు వస్తున్నట్టుగా హడావిడిగా మాట్లాడి వెళ్ళిపోతుంది. ఇంకోసారి నన్నసలు 'స్త్రీ'గానే భావిస్తున్నట్టుండదు.

ఆమెలోని రకరకాల స్థితులు చూశాక ఆమె మీద నాకు కోపం కలగలేదు. ఆమె కూడా ఓ స్త్రీ. ఆవిడకుండే ఇబ్బందులు ఆవిడకుంటాయి. తను స్వేచ్ఛగా మాట్లాడకపోవటం వెనక ఏ కారణాలున్నాయో! ముందు వాటిని అర్థం చేసుకోవాలి కదా. అందుకే నేను అలాంటి ప్రయత్నం చేశాను.

వాళ్ళే కులమో నాకు తెలియదు. నాకెప్పుడూ అలా అడగాలనిపించదు. అంతకుమించి తమ విషయాల గురించి చెప్పటానికి ఆమె ఇష్టపడదు. అన్ని విషయాల్లోనూ అలా ఉంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని కొన్ని విషయాలు ఎంత దాచుకుందామన్నా ఆవిడ నోటి నుండి బయటకొస్తాయి.

వాళ్ళకు చెందిన వారందరూ విదేశాల్లో ఉన్నారు. వీళ్ళు కూడా త్వరలో వెళ్ళిపోతున్నారు. ఈ విషయాలు నేను తెలుసుకోవటానికి చాలా కాలం పట్టింది. ఆమె క్లుప్తంగా మాట్లాడే మాటల్లోని గర్వమూ, అతిశయమూ కూడా నేను గుర్తించాను.

మొత్తంగా ఆమె తన అలవాట్లు చూసి గర్వపడుతూంది. ఈ ప్రపంచంతో సంబంధం లేకుండా తను స్వతంత్రంగా బతుకుతున్నానను కుంటుందామె. నాకంతకంటే ఆశ్చర్యం కలిగించిన విషయం మరొకటుంది.

ఆమెకు తమ కుటుంబ గురించి తెలియటం ఇష్టం లేదు. అయితే చుట్టుపక్కల జరుగుతున్న విషయాలన్నీ ఆమెకు కావాలి. ఆమెలోని ఈ కోణం నాకు ఎంతకూ అర్థం అయి చావలేదు.

అంత ఆరాటం వున్నప్పుడు తలుపులు మూసుకోవటం ఎందుకు? అందరితోనూ స్నేహ పూర్వకంగా వుండవచ్చుగా అనిపించింది. ఎప్పటికప్పుడు బలవంతంగా నిగ్రహించుకుంటున్నానుగానీ నాకయితే ఆమె ముఖాన ఇలా చెప్పాలని పిస్తుంటుంది.

"మీరు గర్వపడాల్సినంత గొప్ప విషయం కాదు. మీరు అలా ఆ గదుల్లో మగ్గిపోవటం స్వేచ్ఛకు కాదు చిహ్నం - బానిసత్వానికి!" అని. అయితే నేనలా ధైర్యం చేయలేకపోయాను. అందుకు కారణం ఒకటే. రేపటి నుంచి నాతోనూ మాట్లాడదు. రెండవది ఆమెకు కొన్ని స్థిరమైన అభిప్రాయా లున్నాయి. మరి ప్రపంచాన్ని గురించి ఆమె ఆరాట పడడంలో అర్థం ఏమిటి? ఏమైనా కావచ్చు. నేననుకుంటున్నది మాత్రం ఇది.

ఆమె ఎంతో బలవంతంగానో, లేదా ఎంతో సంతోషంగానో ఆ గది గోడల నడుమ జీవించవచ్చు. అయినా మనిషిగా తన సహజ స్పందనలను కోల్పోలేదు కదా!

అందుకే ఆమెకు ఇతరుల గురించి అంత ఆరాటం.

పరిశీలించిన కొద్దీ ఇంకా కొన్ని విశేషాలు నాకు అర్థమౌతూ వచ్చాయి.

'ఆంధ్రజ్యోతి' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో నా కథకు మొదటి బహుమతి లభించిందని తెలుసుకున్నాక ఆశ్చర్యం, సంతోషంతోపాటు భయం కలిగింది. ఇంతకు ముందు 'వనిత' మాసపత్రిక వారు నా రెండు కథలకు బహుమతి ఇచ్చారు. 'ఈ వారం కథ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించబడుతున్న రచనలను పాఠకులూ, సాహితీ లోకం ఎంత శ్రద్ధగా గమనిస్తారో చూశాక ఈ బహుమతి భయాన్నే కలిగించింది. ఇది నన్ను మరింత బాధ్యతగా రాయటాన్ని కర్తవ్యంగా వుంచింది



ఈ గౌరవాన్ని నా కందించిన సంపాదకులకూ, 'ఆంధ్రజ్యోతి' వారపత్రికకూ, హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు.

వాళ్ళలో ఆచారం ఎక్కువ. గడపదాటి బయటకు రాకూడదు. అయినా కూడా అలాంటి ఆచారాన్ని బద్దలు చేసి విదేశాలకు వెళ్ళారు కొందరు. ఇక్కడ ఆమె మాత్రం ఆ ఆచారం చాలా గొప్పదిగా నమ్ముతుంది. అంతేకాదు తమ సంస్కృతి పట్ల ఆమెకు గర్వంగా కూడా ఉంది. మరి ఆమె తన ప్రవర్తన గురించి ఎప్పుడైనా విశ్లేషించుకుందా?

విశ్లేషించుకుంటే తనకు తన బలహీనత ఏమిటో అర్థం అయ్యేది... ఆమె అలాంటి ప్రయత్నం చేయదు. నాకెప్పుడైనా అలాంటి ప్రయత్నం చేయించుదాం అనిపించినా ముందుకు వెళ్ళలేక పోతున్నాను.

ఇక్కడ కొంచెంసేపు ఆమెను గురించి ఆపి చుట్టుపక్కలవారి విషయానికొస్తాను. ఆమె బయటకు వస్తుందా రాదా అనేది ఆమె వ్యక్తిగత విషయం. ఆ విషయానికి ఎందుకంత ప్రాముఖ్యం ఇవ్వాలి? పోనీ ఆమె నిజంగానే చాదస్తంతోనూ, బానిస భావాల్తోనే వుందనుకుందాం. మరి వీళ్ళంతా మంచి భావాల్తో ఉన్నారా? లోకంలో జరుగుతున్న వాటినన్నింటినీ సరిగ్గా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారా? ప్రతి విషయం మీదా తమ అజ్ఞానాన్ని అంతగా ప్రతిబింబించాలా?

ఇవేమీ ఆలోచించరు.


తాము ఆవిడకంటే ఎదిగామనుకుంటారు. లేదా ఆమె 'గర్వాన్ని' చూసి కోపం తెచ్చుకుంటారు. వీళ్ళందరూ ఇంతకుమించిన ప్రపంచం ఉందంటే అంగీకరించరు. ఎంతసేపూ చీరలూ, నగలూ, మేడలూ తప్పితే, తమ స్టేటస్ గురించి తాము చెప్పుకోవటం తప్పితే తమ జీవితంలో ఏయే బలహీనతలు సుడులు తిరుగుతున్నాయో ఆలోచించరు.

వీళ్ళందర్నీ కూడా పిలిచి నాకు చెప్పాలని పిస్తుంటుంది.

"మనం చాలా దారుణంగా బతికేస్తున్నాం. ముందు మనకున్న మంచి అలవాట్లు ఏమిటో పరిశీలించుకుందాం" అని.

ఫలితం గురించి చెప్పనవసరం లేదు. ఈ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే ఎక్కడికక్కడ రాజీలు తప్పవేమో... ... అదలా వుంటే... నాకు ఆశ్చర్యం కలిగించిన అంశం ఇంకోటుంది. మా పక్కింటావిడ ఎవరికన్నా మంచినీళ్ళు ఇస్తే... ఆ పాత్రలో, గ్లాసులో, కప్పులో అలా వాకిట్లో పడుండేవి. మొదట్లో మర్చిపోయారేమో అనుకునేదాన్ని. అలా దుమ్మూ, ధూళితో నిండిన వాటిని తిరిగి ఎప్పుడో కడిగేవారు. నాకు చాలా జాలి కూడా కలిగేది. అసలు అలాంటప్పుడు 'టీ'గానీ, మంచినీళ్ళుగానీ ఎందుకివ్వాలి?

ఓ పక్కనుండి ఆధునికత తెస్తున్నవన్నీ, అనుభవించాలి. మనుషుల శ్రమల్తో వస్తున్న వాటిని అనుభవించడానికి అభ్యంతరం లేదు. ఎటొచ్చీ గుర్తించటానికే.



ఆమెలోని విభిన్న కోణాలు చూశాక నేను అర్థం చేసుకుందొకటే.

మనిషి దగ్గర డబ్బనేది ఉంటే, తమ అహాన్నీ, అజ్ఞానాన్నీ, బానిసత్వాన్నీ చూసి కూడా మురిసిపోవచ్చు. గర్వపడవచ్చు.

ఇదంతా ఇలా ఉంటే ఆమె నన్ను "టీ తాగుదాం" అంది.

నిజం చెప్పొద్దూ... ఆ మాటలు ఆమె అనగలగడం నేను సాధించిన ఘన విజయంగా భావించాను. ఆమెకి కూడా సహజమైన స్పందనలు ఇంకా అణగారి పోలేదనే విషయం తెలుసుకుంటున్న కొద్దీ నాకు సంతోషం కలిగింది.

"సరే... నేను తయారు చేసుకొస్తాను" అన్నాను.

"కాదు నేను చేస్తా" నంటూ ఆమె వెళ్ళి రెండు కప్పుల్లో టీ తెచ్చింది. టీ తాగుతుంటే ఆమె కబుర్లు చెప్పింది. ఆ తర్వాత ఆమె ఎందుకో లేచి లోపలికి వెళ్ళింది.

నేను కప్పు కడిగి ఇద్దాం కదా అని లోపలకు తీసుకు వెళ్ళాను. కడిగి పక్కనుంచాను ఇద్దామని.

అప్పుడే గేటు చప్పుడైంది. అది వాళ్ళ గేటు. వాళ్ళ పనిమనిషి వచ్చాడు. నేను తిరిగి నా పనిలో మునిగి పోయాను. ఎవరో పిలిచినట్లుంటే వెళ్ళాను. పనిమనిషి నిలబడి ఉన్నాడు.

"ఏం కావాలి?" అన్నాడు.

"కప్పందంట గదమ్మా"

"అవును" అంటూ తీసుకువెళ్ళి ఇచ్చాను.

అతను వెళ్ళిపోయాడు.

ఆ క్షణం నాకెందుకో అనుమానం వచ్చింది. గబగబ బయటకు వెళ్ళాను.

ఓ మూలన నిలబడి చేతుల్లో కప్పు ఉంచుకొని, తల వంచుకొని టీ తాగుతున్నాడు.

నా మానసిక పరిస్థితిని ఊహించుకోవాల్సిందే తప్పించి వివరించటం కష్టం.

అంటే... అంటే... నాకు కూడా ఆ కప్పుతోనే ఇచ్చింది.

బహుశా నేను కడిగి ఇవ్వకుంటే ఓ వారం రోజులు అలానే ఉంచేదేమో...

తలుచుకుంటున్న కొద్దీ ఆవేశం రగులుతూంది... ఈ విషయం ఆయనకు చెప్పాక నవ్వుతూ ఓ మాట అన్నారు.

"నిన్ను చూస్తే జాలేస్తుంది" అని

"ఎందుకు?" అన్నాను.

"నిన్నునువ్వు ఎందుకంత ప్రత్యేకంగా భావించుకుంటున్నావు? అతనికంటే నువ్వేం గొప్పదానివి కాదు కదా" అని.

నిజం...

నా కళ్ళు తెరుచుకుందప్పుడే.

ఈ అవమానం నాది కాదు... అతనిదీ కాదు.

మనిషికి మనిషి చేస్తున్నది... తనకి తాను చేసుకుంటున్నది.

ఏది ఏమైనా ఆమెకు నేను జవాబు చెప్పి తీరతాను.

ఆమె ఏమనుకున్నా సరే.

అంతకంటే నాకు లభించిన గుణపాఠం వేరే

# ఆంధ్రజ్యోతి
## సచిత్ర వారపత్రిక

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

సంయుక్తంగా నిర్వహించిన

# కథలు, కార్టూన్ల పోటీ ఫలితాలు

*పోటీలో మొదటి బహుమతికి (రూ.1000/-) ఎంపికైన కథ*

ఆమె – సంధ్యాలక్ష్మణ్ (పి.జానకి, ఏలూరు)

*రెండవ బహుమతికి (రూ.700/-) ఎంపికైన కథ*

ప్రమోషన్ – సి.నరశింహాచార్యులు (సి.నరశింహాచార్యులు, మదనపల్లి)

*మూడవ బహుమతికి (రూ.400/-) ఎంపికైన కథ*

గోర్కీ పాత్ర – డాక్టర్ వి.చంద్రశేఖర్, గుంటూరు

*300 రూపాయల బహుమతికి యోగ్యమైనవిగా ఎంపికైన ఆరు కథలు*

పారిస్ కుక్కపిల్ల – పసుపులేటి మాధవరావు, హైదరాబాద్

ఏరుదాటాక – పినిశెట్టి శ్రీనివాసరావు, ఒంగోలు

మచ్చుకో జీవితం – మోహన్, ఖరగ్‌పూర్

ఎందుకంటే – జి.భవానీరమణ, సికింద్రాబాద్

అమ్మ – జె.స్వర్ణలత, రాజమండ్రి

ట్రీట్‌మెంట్ – శ్రీధర శ్రీరామకృష్ణ, తిరుపతి

*150 రూపాయల బహుమతికి ఎంపికైన ఆరు కథలు*

రాతివనం – సలీం, హైదరాబాద్

''ఆడపిల్లనే కంటాను'' – ఎస్.కె.నాగేశ్వరరావు, పెనుగొండ, ప.గో.

'నస్త్రీ...' – కె.కృష్ణకుమారి, రాజమండ్రి

తను మనిషి కాడా? – ఎస్సెస్జీ, కందుకూరు

మాతృత్వం – జి.లక్ష్మి, హైదరాబాద్

సంసార జ్ఞానం – ఎం.వి.బి.వినాయకశర్మ, విజయవాడ

*75 రూపాయల పారితోషికానికి ఎంపికైన 8 కార్టూన్లు ఈ క్రింది వారివి*

మానస (వరంగల్), ఎస్.రామనరసింహం (సరసి, హైదరాబాద్), ఎ.వి.మోహనగుప్తా (విజయవాడ), విజయశ్రీ (గోనెగండ్ల), గౌతమ్&బొబ్బిలి (ద్రాక్షారామం), ఎక్కలదేవి (రాజాపేట), షేక్ బాజీ (మార్టేరు), రవీంద్ర (విజయవాడ)

*విజేతలకూ, పోటీలో పాల్గొన్నవారికీ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక అభినందనలు తెలియజేస్తున్నది. పైన ప్రకటించిన కథలూ, కార్టూన్ల విషయంకాక, మిగతా వాటిని గురించి మమ్మల్ని అడుగుతూ ఇబ్బంది పెట్టవద్దనీ, పోటీకి పంపిన వాటిని తిప్పి పంపలేమని ముందే తెలియజేసుకున్నామనీ, మరోసారి గుర్తుచేస్తున్నాము.*

*ఎంపిక కాని కథలనూ కార్టూన్లనూ ఆయా రచయితలూ, కార్టూనిస్టులూ ఇతర పత్రికలకు నిరభ్యంతరంగా పంపుకోవచ్చును.*

— ఎడిటర్



ఉంది.

ఈ ప్రపంచాన్ని గురించి నా అంచనాలు సరే...

నా గురించేమిటి?

ముందు నన్ను నేను సంస్కరించుకోవడం నాకే కాదు, ఈ సమాజానికీ మేలు చేస్తుంది ●



## పూలు – చివాట్లు

''నిన్న మా ఆవిడకి పూలు తీసుకెళ్తే గట్టిగా చివాట్లు పెట్టిందిరా'' అన్నాడు

''మీ ఆవిడకేమైనా పిచ్చా?'' అడిగాడు సీతాపతి.

''పిచ్చో, పాడో. నేనిచ్చిన పూలలో ఓ హేర్‌పిన్ వుందట.''

–ఎస్.జి. శేషాద్రి, పావగడ

తె.క.స. కార్టూన్ల పోటీలో బహుమతి పొందినవి

